# ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ ఉద్యాన పంటలలో పాటించవలసిన సూచనలు

## పండ్ల తోటలు

### సాధారణ పంటలు

- కొత్తగా నాటిన వివిధ రకాల పండ్ల మొక్కలును వెదురు కర్రలతో కట్టి గాలికి వంగిపోకుండా ఆధారం కల్పించాలి.
- గాలికి దెబ్బతిన్న /విరిగిపోయిన కొమ్మలను సీకేచర్ ఉపయోగించి కత్తిరించాలి మరియు కత్తిరించిన చివర్లకు COC లేదా బోర్డో మిశ్రమం పూయాలి.
- సాధ్యమైనంత వరకు వర్షపు నీరును 48 గంటల కంటే ఎక్కువ సమయం చెట్ల చుట్టూ నిలువకుండా చూసుకోవాలి. నిలిచిన నీటిని వెంటనే గండి కొట్టి మురుగు నీరు తోట నుండి బయటకి పోయే వసతి కల్పించాలి.
- చెట్టు చుట్టూ మట్టిని ఎగదోయడం వలన వేరుకుళ్ళు నష్టాన్ని నివారించవచ్చు.
- 1% KNO 3 లేదా 2% యూరియా ద్రావణాన్ని 2-3 సార్లు వర్షాలు తగ్గిన తర్వాత పిచికారీ చేయాలి.
- వర్షాలు కురిసే సమయంలోఎరువులు వేయరాదు. వర్షాలకు ఎరువులు తేలికగా భూమి లోపలి పొరలలోకి పోయి చెట్లకు అందుబాటులో ఉండదు. కాబట్టి వర్షం వెలసిన వెంటనే యూరియా లేదా మల్టీ కె 10 గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- నత్రజనిని యూరియా రూపంలో కాకుండా అమ్మోనియా రూపంలో అందిస్తే ఎక్కువ నష్టం ఉండదు.□
- మచ్చ తెగులు నివారణ కోసం తెగులు ఆశించిన కొమ్మలను, ఆకులను తీసివేసి కార్బెన్డజిం 1 గ్రా/లీ. లేదా మాంకోజెబ్ 2 గ్రా/ లీ. పిచికారీ చేయాలి.
- అధిక వర్షాలకు జామలో ఎండు తెగులు అధికంగా వ్యాప్తిచెందుతుంది. దీని నివారణ కోసం 90 కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేప పిండి, 2 కిలోల ట్రైకోడెర్మావిరిడి అనే జీవ శిలీంధ్రనాశిని కలిపి ప్రతి చెట్టుకి 30-40 కిలోలు వేయాలి.
- సాధ్యమైనంతవరకు వర్షపు నీరు 48 గంటల కంటే ఎక్కువ సమయం మొక్క చుట్టూ నిలువకుండా చూసుకోవాలి. నిలిచిన నీటిని వెంటనే గండి కొట్టి మురుగు నీరు పోయే వసతి కల్పించాలి.
- 48 గంటల లోపు నీరు తీయలేని పక్షం లో, ఆక్సీజన్ కలిన ఫర్టిలైజర్లు కాలిషియం హైడ్రాక్సైడ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, మెగ్నెషీయం పెరాక్సైడ్ వంటి రసాయన ఎరువులు 5గ్రా. ఒక చదరపు మీటరుకు (50 కే. జీ / హె) వేసినట్లైతే ముంపునకు గురైన మొక్కలు త్వరగా కోలుకోగలుగుతాయి.

### రేగు

- తోటలలో నిలువ ఉన్న నీటని బయటకు తీసివేయాలి.
- గొంగళి పురుగుల నివారణకు కివనాల్ ఫాస్ 2మి.లీ /లీ లేదా క్లోరోపిరిఫోస్ 2.5మి.లీ /లీ చొప్పున పిచికారీ చేయాలి.
- బూడిద తెగులు నివారణకు డైనోకాప్ 1మి.లీ /లీ లేదా ట్రైడిమెఫాన్ 1మీ.లీ /లీ 20 రోజులు వ్యవధి లో రెండు సార్లు పిచికారీ చేయాలి.

**ధానిమ్మ**

- తోటలలో నిలువ  ఉన్న నీటని బయటకు తీసివేయాలి.
- మొదళ్ళు వద్ద మట్టిని తిరగవేయాలి.
- చెట్టు మొదళ్ళను కాపర్ ఆక్సీ క్లరైడ్ 3గ్రా. /లీ నీటికి కలిపిన ద్రావణంతో తడిపి వేర్లు తెగుళ్లకు గురి కాకుండా చూడాలి.
- బాక్సటరియా తెగుళ్ళ నివారణకు కాపర్ ఆక్సీ క్లరైడ్ 30గ్రా. /10లీటరు నీటికి మరియు సెపోటసైకిన్ 2.5గ్రా. / 10 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ఎండిపోయిన మరియు తెగుళ్ళ సోకిన కొమ్మలను కత్తిరించి నాశనం చేయాలి.  బాక్టీరియా తెగుళ్ళ ఉధృతిని తగ్గించేందుకు, కత్తిరించిన భాగాలకు బోర్డో పేస్టు్న పూయాలి.

**నేరేడు**

- అధిక నీటిని తీసివేసి, గొర్రుతో దున్నిన తర్వాత, తేలికగా చెట్టుకు చుట్టూ త్రవ్వి పాదులు తయారు చేసుకోవాలి.
- చెట్టు మొదళ్ళను కాపర్ ఆక్సీ క్లరైడ్ 3గ్రా. /లీ నీటికి కలిపిన ద్రావణంతో తడిపి వేర్లు తెగుళ్లకు గురి కాకుండా చూడాలి.

**వర్షానంతరం తీసుకోవలసిన జాగ్రత్తలు**

- వానా కాలం లో వచ్చే నారు కుళ్ళు , వేరు కుళ్ళు సమస్యలను నివారించటానికి వర్షం వెలిసిన వెంటనే కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రా లేదా డైథాన్- 45 2గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వర్షాలకు నత్రజని ఎరువులు తేలికగా భూమిలోపలి పొరలలోకి పోయి మొక్కకు అందు బాటులో  ఉండదు. కాబట్టి వర్షం వెలసిన వెంటనే యూరియా లేదా మల్టీ కె 10 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నత్రజనిని యూరియా రూపం లో కాకుండా అమ్మోనియా రూపంలో అందిస్తే ఎక్కువ నష్టం ఉండదు.
- పండ్ల తోటలో పడి పోయిన కొమ్మలను నరికి బోర్డో పేస్ట్ ను పూయాలి.

**ద్రాక్ష**

- నిరంతర భారీ వర్షాలు ఆగిపోయిన తర్వాత, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 3 గ్రా/లీ మరియు మెగ్నీషియం సల్ఫేట్ 3 గ్రా/లీ నీటికి చొప్పున పిచికారీ చేయాలి.
- ఆంత్రాక్నోస్ తెగులు  నివారణ కోసం కార్బెండజిమ్/థియోఫెనేట్ మిథైల్ @ 1 గ్రా/లీ నీటికి  చొప్పున పిచికారీ చేయాలి.
- బాక్టీరియల్ మచ్చ తెగులు మరియు ఆంత్రాక్నోస్ నివారణ కోసం కాసుగామైసిన్ + కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 0.75 గ్రా/లీ నీటికి చొప్పున పిచికారీ చేయాలి
- బూడిద తెగులు మరియు ఆంత్రాక్నోస్ నివారణ కోసం హెక్సాకోనజోల్ @ 0.75 మి.లీ/లీ నీటికి చొప్పున పిచికారీ చేయాలి

- బూజు తెగులు నివారణకు, వర్షాలు తగ్గిన వెంటనే, డైమెథోమార్ఫ్ @ 0.75 గ్రా/లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలి మరియు ఆ తరువాత 3 రోజులకి,బోర్డో మిశ్రమం @ 0.5% (లేదా) కాపర్ హైడ్రాక్సైడ్ @ 2 గ్రా/లీటరు (లేదా) కాపర్ ఆక్సీ క్లోరైడ్ @ 3 గ్రా/లీ నీటికి చొప్పున పిచికారీ చేయాలి

**అరటి**

- లేత మరియు గెలలు వచ్చిన తోటల్లో భారీ వర్షాల వలన నిలబడిన నీటిని సాధ్యమైనంత త్వరగా తోట నుంచి బయటకు పంపించాలి
- వేరు వ్యవస్థకు గాలి తగలడం కోసం గొర్రు సాయంతో అంతర కృషి చేయాలి
- వర్షం తగ్గిన తర్వాత 0.5% పొటాషియం నైట్రేట్ లేదా యూరియా 0.5% ద్రావణంను రెండు నుంచి మూడు దఫాలుగా మొక్కపై పిచికారి చేయాలి
- 80 g పొటాష్ ఎంఓపి మరియు 100 g యూరియా ప్రతి మొక్క 2-3 దఫాలుగా అందించాలి
- సిగటోక తెగులు వ్యాపించకుండా వర్షాలు అనంతరం ప్రొపికోన జోల్ 0.1% ను 2-3 సార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి
- లేత మొక్కలు నీట మునిగి కుళ్ళి చనిపోయినచో కొత్త మొక్కలు నాటుకోవాలి
- ఒకవేళ ఆరు నెలల వయసు దాటిన తోటల గాలికి పడిపోకుండా వెదురు బద్దలతో ఊతం అందించాలి
- గెలలు కోతకు దగ్గరగా ఉన్నచో మొక్క పడిపోయినచో గెల భూమికి తగలకుండా ఆకులతో అమర్చి సాధ్యమైనంత త్వరగా 15- 20 రోజులలో కోత కోయాలి
- అప్పటికే గెలలు కోసినచో సాధ్యమైనంతవరకు పండ్లు మాగ పెట్టే రైపనింగ్ చాంబర్లలో ఉంచి గెలలు సమరీతిగా పండేలా చేసే మార్కెట్ చేసుకోవాలి

**బొప్పా యి**

- తోటల్లో భారీ వర్షాల వలన నిలబడిన నీటిని త్వరగా తోట నుంచి బయటకు పంపాలి  అనంతరం కాపర్ ఉండే శిలీంద్ర నాశనిని మొక్కల మొదల్లో పోయాలి
- 1% $KNO_3$ లేదా 2% యూరియా ద్రావణంను 2-3 సార్లు పిచికారి చేయాలి
- పక్వానికి వచ్చిన పండ్లను సాధ్యమైనంత త్వరగా కోసి మార్కెట్ చేయాలి
- కోత కోసిన పండ్లకు సరైన గాలి వెలుతురు తగిలే ప్రదేశాల్లో నిల్వ ఉంచి త్వరగా మార్కెట్ చేయాలి
- రాలిపోయిన కాయలను సేకరించి వెంటనే మార్కెట్ చేయాలి మరియు ప్రాసెస్ పదార్థాలుగా చేసి మార్కెట్ చేయాలి

**కూరగాయలు:**

**టమాట, వంకాయ, ఉల్లి, మిరప, బెండ, తీగ జాతి కూరగాయలలో తీసుకోవలసిన చర్యలు**

- పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలి
- పంట మీద 13-0-45 @ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- మొక్కలకు మట్టిని ఎగదోయాలి
- నిటారుగా పెరిగే మొక్కలకు ఊతమివ్వాలి

- 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు యూరియా ద్రావణం @ 10 గ్రా / లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- చనిపోయిన మొక్కలను తీసివేసి ఆ ప్రదేశంలో మళ్లి విత్తుట లేదా నారు నాటుట చేపట్టాలి
- కలుపు నివారణకు అంతర కృషి చర్యలు చేపట్టాలి
- 19-19-19 @ 5గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి తరువాత సూక్ష్మపోషక మిశ్రమం @ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి
- మిరపలో 10 గ్రా యూరియా + 10 గ్రా చక్కర ఒక లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి
- మొక్కలు ఎక్కువ కాలం నీటిలో మునిగినట్లైతే మెగ్నిషియం సల్ఫేట్ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- ఇనుము ధాతువు లోపం కనిపించినట్లైతే 50 గ్రా అన్నభేది + 10 గ్రా నిమ్మఉప్పు 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పంట పై పిచికారీ చేయాలి
- ఆకు మచ్చ, బూడిద మరియు బూజు తెగుళ్ల నివారణకు కార్బన్డజిమ్ + మాంకోజెబ్ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి
- కాయ తొలుచు పురుగుల నివారణ కోసం నోవాల్యూరాన్ 0.75 ml లీటరు నీటికి చొప్పున లేదా థయోధికార్బ్ 1గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- బాక్టీరియా ఆకు మచ్చ తెగులు మరియు కోనోఫోరా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రా + ప్లాంటమైసిన్ 1 గ్రా 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి
- కాయ కుళ్ళు, పక్షి కన్ను తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 ml లీటరు నీటికి లేదా డైఫెంకోనజోల్ 0.5 ml లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి

**పూల పంటలు**

ప్రస్తుతం రాష్ట్రంలో సాగు చేస్తున్న వివిధ పూల పంటలు అయినటువంటి మారిగోల్డ్, ట్యూబరోస్, మల్లె మరియు గులాబీ లో అధిక వర్షాల వలన చీడపీడల ఉధృతి పెరుగుతుంది. అంతే కాకుండా వేరు కుళ్ళు తీవ్రత వివిధ పంటలలో పెరుగే అవకాశం ఉంది. అందువల్ల పొలంలో అదనపు నీటిని తీసివేసి, సిఫార్సు ప్రకారం అనుబంధ నత్రజనితో కూడిన ఎరువులు వేయడంతో పాటు అంతర కృషి చేయాలి.

వివరాలు

**బంతి మరియు చామంతి**

**నారు దశలో**

కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) కార్బెండజిమ్ – 2 గ్రా/లీటర్ లేదా క్యాప్టాన్ @ 2 గ్రా స్ప్రే (లేదా) మొక్క మొదలులో పోయాలి.

**లిల్లి మరియు గులాబీ**

**శాఖీయ దశ**

- సరైన డ్రైనేజీని అందించాలి.
- దెబ్బతిన్న మొక్కలను తిరిగి నాటడం N (యూరియా) 36 kg/ac ఎరువును టాప్ డ్రెస్సింగ్గా  వేయాలి.
- అదనపు నీటి ఒత్తిడిని తగ్గించడానికి 50-100 ppm సాలిసిలిక్ యాసిడ్ ఫోలియర్ స్ప్రే అందించాలి.

**పూలదశ**

- అదనపు నీటిని చానెల్స్ ద్వారా బయటకు పంపాలి.
- మొక్కకు ఊత ని అందించాలి
- పంటపై భారాన్ని తగ్గించడానికి దెబ్బతిన్న పువ్వులను తొలగించాలి.
- గులాబీ విషయంలో, చనిపోయిన మరియు చీడపీడల కొమ్మలను తీసివేయాలి మరియు కాపర్ ఆక్సీ క్లోరైడ్ పేస్ట్ ని పూయలి.

**వివిధ పంటలలో చీడపీడల నివారణ చర్యలు**

**బంతి**

- వేరు కుళ్లు తెగులు - కార్బెండజిమ్ @ 2 గ్రా/లీ నీరు (లేదా) మాంకోజెబ్ - @ 2 గ్రా/లీ నీరు
- ఆకుమచ్చ తెగులు - క్లోరోథలోనిల్ @2గ్రా/లీ నీరు (లేదా) కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) థియోఫనేట్ మిథైల్ @1.5 గ్రా/లీ తో పిచికారీ చేయాలి.

**మల్లె**

- ఆకు ముడత -మాంకోజెబ్ -@ 2గ్రా/లీ లేదా కార్బెండజిమ్ 1.5గ్రా/లీ. తో పిచికారీ చేయాలి.
- విల్ట్ - కాపర్ ఆక్సీ క్లోరైడ్ @3g/l లేదా ట్రిఫ్లోక్సిస్ట్రోబిన్+ట్యూబ్కోనజోల్ @0.75 గ్రా లేదా డైఫెన్కోనజోల్@ 0.5 గ్రా/లీ. నీటితో మొక్క మొదలల్లో మిశ్రమాన్ని పోయాలి.

**లిల్లీ**

- రెమ్మ తెగులు - కార్బెండజిమ్ @ 2 గ్రా/లీ తో పిచికారీ.

**ట్యూబెరోస్ బ్లోస్సోమ్  మిడ్జ్ నిర్వహణ:**

- బ్లూసమ్ మిడ్జ్ కోసం పరిశుభ్రత  అత్యంత ముఖ్యమైన నిర్వహణ పద్ధతి. మొక్కపై పురుగు సోకిన మొగ్గలు అన్నీ తొలగించి నాశనం చేయాలి.
- పూర్తిగా నాశనం చేయడానికి సోకిన పూల మొగ్గలను ప్లాస్టిక్ సంచిలో లేదా మూసివున్న కంటైనర్లో  ఉంచాలి. అదేవిధంగా కాల్చి వేయాలి.
- హెక్టారుకు 100 పసుపు స్టిక్కీ ట్రాప్లను  అమర్చాలి.
- సాయంత్రం వేళల్లో 5 ml / లీ. చొప్పున NSKE వేప గింజల కషయంతో  నేలను తడపాలి
- ట్యూబరోస్ యొక్క రెండు వరుసల మధ్య క్లోర్పైరిఫాస్  20 EC@ 2 ml/లీటరును పిచికారీ చేయాలి
- రసాయన మందులను పిచ్చికారి చేసేటప్పుడు నీతి తడులను ఇవ్వ రాదు.

- లార్వా మట్టిలోకి ప్రవేశించకుండా మరియు ప్యూపేట్ను నిరోధించడానికి బెడ్లపై  మరియు వరుసల మధ్య నల్లటి పాలిథిన్ మల్చ్ను ఉపయోగించాలి.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

**1. కలబంద (Aloe vera):**

- ఇది దృఢమైన పంట కాబట్టి, భారీ వర్షాలకు తక్కువ నష్టం కలుగుతుంది.
- నీటి నిల్వలు ఎక్కువ కాలం ఉండకుండా సరైన నీటి పారుదల వసతులు (drainage) కల్పించాలి.
- వేరుజబ్బులు (root rot) లేదా శిలీంధ్ర వ్యాధుల కోసం క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి.

**2. అశ్వగంధ (Ashwagandha):**

**సమస్య:** తక్కువ సమయంలో అధిక వర్షపాతం వలన నీరు నిల్వ కావడం, దాంతో వేర్లకు నష్టం, పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది.

**నిర్వహణా పద్ధతులు (Management Practices):**

- పొలంలో నిల్వైన నీటిని వెంటనే తొలగించాలి.
- మొక్కలు కోలుకోవడానికి 2% యూరియా ద్రావణాన్ని 2–3 సార్లు పిచికారీ చేయాలి.
- వీలైనంత త్వరగా ఒక ఎకరానికి 10 kg MOP + 30 kg యూరియా బూస్టర్ డోస్ ఇవ్వాలి.
- పొలం సాధారణ స్థితికి వచ్చిన వెంటనే వేర్లను కోయాలి.
- కోసిన వేర్లను శుభ్రమైన, ఎత్తైన సిమెంట్ నేలపై ఆరబెట్టాలి.
- చెడిపోయిన లేదా ఫంగస్ సోకిన వేర్లను వేరుచేసి పారేయాలి.
- ఎండిన వేర్లను సురక్షితమైన పురుగుమందులతో శుభ్రం చేసిన గోనె సంచుల్లో నిల్వ చేయాలి.
- పంటను చల్లని, పొడిగా, గాలి సరఫరా బాగా ఉన్న గదుల్లో నిల్వ చేయాలి.
- నష్టాలను తగ్గించేందుకు మార్కెట్లో   వీలైనంత త్వరగా అమ్మాలి.
- ఫంగల్ ఇన్ఫెక్షన్ నియంత్రణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ (COC) @ 3 g/L తో మట్టి ద్రావణం ఇవ్వాలి.
- నేలపురుగులు నియంత్రణకు క్లోరోపైరిఫాస్ @ 2 ml/L పిచికారీ చేయాలి.
- మొక్కలు బలహీనంగా మారినప్పుడు లేదా రంగు మార్పులు కనబడినప్పుడు వేప నూనె పిచికారీ చేసి మొక్క ఆరోగ్యాన్ని పెంచాలి.

**2. లెమన్ గ్రాస్ &amp ; సిట్రోనెల్లా (Lemongrass & Citronella):**

- ఈ పంటలు అధిక వర్షపాతం పట్ల కొంత సహనంగా ఉంటాయి.

**జాగ్రత్తలు:**

- సరైన నీటి పారుదల ద్వారా నీటి నిల్వలు నివారించాలి.
- పంట చుట్టూ మట్టిబండ్లు, డైవర్షన్ కాల్వలు నిర్మించి అదనపు నీటిని మళ్లించాలి.
- వేర్ల చుట్టూ గాలి ప్రసరణకు సహకరించేలా తరచుగా కలుపు తీయడం, మట్టిని కలపడం చేయాలి.

**3. తులసి (Tulasi / Holy Basil):**

- నీటి నిల్వకు అత్యంత సున్నితమైన పంట.

**నిర్వహణా పద్ధతులు (Management Practices):**

- పొలంలో నీటి నిల్వలు వెంటనే తొలగించాలి.
- వేర్ల చుట్టూ గాలి ప్రసరణ పెంచడానికి తరచుగా మట్టి కలపడం, కలుపు తీయడం చేయాలి.
- వర్షాల తరువాత తేలికపాటి సేంద్రియ ఎరువులు లేదా ఫోలియర్ పోషకాలు (foliar nutrition) ఇవ్వాలి.
- ఆకులకు బ్లైట్, వేరుజబ్బుల కోసం పర్యవేక్షించాలి. లక్షణాలు కనిపిస్తే తగిన జీవ నియంత్రణ లేదా ఫంగిసైడ్స్ వాడాలి.

**4. వాక్కాయ & నిమ్మ గడ్డి**

- అధిక వర్షాల కారణంగా పొలంలో నీరు నిలవడం వేర్లకు హానికరం, నీరు సులభంగా బయటకు వెళ్లేలా చూడాలి
- నీరు ఎక్కువ కాలం నిలబడితే, లోపలి పొరలో ఉండే లవణాలు పై పొరలోకి వచ్చి నేల స్వభావం మారుతుంది దీని వలన చెట్ల వేర్లు మాడి పోయే ప్రమాదం ఉంది.
- తోటల్లో కలుపు మొక్క లను పద్ధతిగా నాశనం చేయడం ద్వారా పురుగుల సంఖ్యను తగ్గించవచ్చు.

**ప్లాంటేషన్ పంటలు**

**పసుపు**

- పసుపు తోటలు ప్రస్తుతం పెరుగు దశలో ఉంది
- ఈ నెలలో అధిక వర్షాల ల వల్ల పసుపు తోటలలో నీరు నిలిచి అధిక తేమ తో దుంప కుళ్ళు వచ్చే అవకాశముంది, కావున రైతు సోదరులు తమ పసుపు తోటలలో నీరు నెలవకుంట చూసుకోవాలి.
- వర్షాలు ఆగిన తర్వాత 500 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా రోడోమైల్ ఎకరా భూమి తడిచేవిధంగా చల్లుకోవాలి.
- మొక్కల ఆకులు తెల్లగా మారితే మల్టీ కె లేదా యూరియా 5గ్రాములు ఎకరాలు పిచికారి చేసుకోవాలి
- మరిన్ని వివరాలకు పసుపు కేంద్రం కమ్మర్పల్లీ శాస్త్రవేత్తలను సంప్రదించాలి

**ఆయిల్ ఫామ్ మరియు కొబ్బరి**

- నిలబడిన నీటిని మొక్క వేరు వ్యవస్థ దగ్గర ఉంచకుండా తోట నుంచి కాలువ తయారుచేసి బయటకు పంపాలి
- లేత తోటలలో ఆయిల్ ఫామ్ కార్బన్డిజం మరియు కొబ్బరిలో కాపర్ దాతు శిలీంద్ర నాశనిని పిచికారి చేయాలి
- వర్షాలు అనంతరం సిఫారసు చేయబడిన ఎరువులను అందించాలి
- కోతకు తయారైన గెలలను వెంటనే మార్కెట్ చేయాలి

**పరిశోధనా సంచాలకులు**

**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం**